గూడెంలోని దెబ్బతిన్న బొప్ప సముద్రం తూం షెటర్

# మరమ్మతుకు నోచుకోని తూము షెటర్

- వృథాగా పోతున్న బొప్పసముద్రం చెరువు నీళ్లు
- ఆందోళనలో ఆయకట్టు రైతులు
- వెంటనే బాగుచేయాలని విన్నపం

ముస్తాబాద్, డిసెంబర్29: గూడెంలోని బొప్ప సముద్రం చెరువు ప్రత్యక్షంగా, 84 ఎకరాలు, పరోక్షంగా మరో వంద ఎకరాలకు సాగునీరందిస్తూ ఆయకట్టు రైతులకు జీవ నాధారంగా ఉన్నది. ప్రస్తుతం ఆయకట్టుకు నీరు వెళ్లే తూము షెటర్ శిథిలావస్థకు చేరడంతో నీరు వృథాగా పోతున్నదని రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తున్నది. వానకాలంలో పై నుంచి వచ్చిన వరద నీటితో చెరువు పూర్తి స్థాయిలో నిండుకున్నప్పటికీ.. తూము షెటర్ చెడిపోవడంతో నీరు వృథాగా పోతున్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తూము షెటర్ బాగు చేయాలని రైతులు కోరుతున్నారు.

### నీరు నిల్వ ఉంటలేవు..

బొప్ప సముద్రం చెరువు ద్వారా సుమారు 200ఎకరాల రైతు కుటుంబాలకు జీవనోపాధి కలుగుతుంది. గతంలో చెరువులో నీరు ఉండడంతో మాకు ఎలాంటి ఇబ్బంది ఉండేది కాదు. కొద్ది రోజులుగా తూం షెటర్ చెడిపోయి.. నీరు వృథాగా పోతున్నది. దీంతో ఆయకట్టు రైతులకు సాగునీటికి ఇబ్బందులు ఏర్పడవచ్చు. అధికారులు స్పందించి తూమును బాగు చేయాలి.

**- సబ్బని దేవయ్య, రైతు (గూడెం)**

### త్వరలో పనులు ప్రారంభిస్తాం

గొప్ప సముద్రం తూము షెటర్ మరమ్మతులకు గతంలోనే ప్రతిపాదనలు పంపించాం. నిధులు కూడా మంజూరయ్యాయి. టెండర్లు పూర్తికాగానే పనులు పూర్తి చేస్తాం. తూముతోపాటు షెటర్‌ను బాగు చేసి, రైతులకు సాగునీరు అందిస్తాం. పిల్ల కాలువలు బాగు చేసేందుకు రైతులు సహకరించాలి.

**- రవికుమార్, నీటి పారుదలశాఖ సబ్ డివిజన్ ఇంజినీరింగ్ అధికారి**

## ఆర్ఎంపీ రిమాండ్

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 29: నిర్లక్ష్య వైద్యంతో మహిళ మృతికి కారణమైన ఆర్ఎంపీని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. సముద్రలింగాపూర్ గ్రామంలోని తుర్కషీ కాలనీకి చెందిన మహమ్మద్ ఖాసింబీ(30) రెండు రోజుల క్రితం తీవ్రమైన జ్వరంతో తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ జజ్జరి దేవేందర్ వద్దకు వెళ్లింది. మహిళను పరిశీలించి ఇంజక్షన్లు ఇచ్చి మందులు ఇవ్వగా, తగ్గకపోవడంతో మరునాడు గ్లూకోజ్ పెట్టడంతో స్పృహ కోల్పోయింది. బంధువులు ఎల్లారెడ్డిపేటలోని ఓ దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ శనివారం మృతిచెందిది. ఆర్ఎంపీ నిర్లక్ష్యంతో తన భార్య ఖాసింబీ మృతి చెందిందని భర్త మహమ్మద్ అజీమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు దేవేందర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

వీర్నపల్లి, డిసెంబర్ 29: రాష్ట్రస్థాయి సీఎం కప్ ఖోఖో పోటీలకు వీర్నపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థి జీ అభిలాష్ (సీఎస్ఈ సెకండియర్) ఎంపిక కావడంపై ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్ ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. పీడీ ప్రతాప్ కుమార్, విద్యార్థి అభిలాష్‌ను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

గంభీరావుపేట, డిసెంబర్ 29: కొత్త పల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం వెంకటరామారావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కీర్తన, అనుహ్య, రమ్యశ్రీ జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో సత్తా చాటి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు హెచ్ఎం తెలిపారు. 30న వరంగల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని చెప్పారు.

## రేషన్‌డీలర్ నియామకానికి రాత పరీక్ష

వేములవాడ, డిసెంబర్ 29: వేములవాడ రెవెన్యూ డివిజన్ పరిధిలో రేషన్‌డీలర్ల నియామకానికి ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాత పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాజేశ్వర్ మాట్లాడుతూ, ఖాళీగా ఉన్న 16రేషన్ దుకాణాలకు 110మంది దరఖాస్తు చేసుకోగా, 102మంది అభ్యర్థులు మాత్రమే హాల్ టికెట్లు తీసుకున్నారని తెలిపారు. ఆదివారం వంద మంది పరీక్ష రాయగా, ఇద్దరు గైర్హాజరైనట్లు చెప్పారు. రాత పరీక్ష మూల్యాంకం పూర్తయిన తర్వాత అర్హత సాధించిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని, అభ్యర్థులకు పూర్తి వివరాలు తెలియజేస్తామని ఆర్డీవో తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

CHANGE OF NAME
Arvapalli Shobha Rani, W/o. Umapathi (old Name) H.No. 6-12-19/A, V/o. Kothapalli, Gambhiraopet Mandal, Rajanna Sircilla Dist. My Name Was Changed to ARVAPALLI SHOBHA W/o. UMAPATHI (New Name)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

# కుంట కథ 'కంచె'కేనా!

- భూరవ్వ కుంట కబ్జా ఒక చోట.. కంచె వేసింది మరో చోట
- నిధుల్లేక ఎకరానికే వేశామంటున్న అధికారులు
- కుంటను కాపాడండి.. అంటూ స్థానికుల వేడుకోలు

కబ్జాదారులు చదును చేసిన కుంట

అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన కంచె

కోనరావుపేట, డిసెంబర్ 29: భూరవ్వ కుంటను కబ్జా కథ కంచెకే పరిమితమైంది. భూ బకాసూరులు ఏకంగా పద్నాలుగు ఎకరాలు కబ్జా చేస్తే.. అధికారులు మాత్రం కేవలం ఎకరం భూమికే మాత్రమే కంచె ఏర్పాటు చేశారు. ఇదేంటని గ్రామస్తులు అడిగితే.. కుంటలో మిగిలిన ఎకరానికి మాత్రమే కంచె ఏర్పాటుకు నిధులు ఉన్నాయని చెప్పడం పలు విమర్శలకు తావిస్తోన్నది. వివరాల్లోకి వెళ్తే.. కోనరావుపేట మండలం వట్టిమల్ల గొల్లపల్లిలోని అటవీ ప్రాంతంలో భూరవ్వ కుంట 15ఎకరాల్లో ఉన్నది. వారం, పది రోజుల నుంచి కుంటలోని భూమిని కబ్జాదారులు ట్రాక్టర్లతో చదును చేసుకుని కబ్జా చేసుకున్నారు. దీంతో నమస్తే తెలంగాణ దినపత్రికలో 'భూరవ్వ కుంటా స్వాహా' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో ఉన్నతాధికారులు స్పందించారు. వారి ఆదేశాల మేరకు ఫారెస్ట్ సెక్షన్ అధికారి అన్వర్ క్షేత్రస్థాయిలో కుంట వద్దకు వెళ్లి పరిశీలించారు. అక్రమార్కులు చదును చేసి.. కబ్జా చేసుకున్న భూమిని వదిలేసి, కుంటలో మిగిలి ఉన్న ఎకరానికి మాత్రమే జేసీబీ సాయంతో కంచెను ఏర్పాటు చేశారు. కబ్జా అయిన భూమికి మాత్రం కంచె ఏర్పాటు చేయకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తుంది. ఇదేమిటి అని పలువురు గ్రామస్తులు అధికారులను ప్రశ్నించారు. ఎకరానికి కంచె ఏర్పాటు చేయడానికి మాత్రమే కార్యాలయంలో నిధులు ఉన్నాయని నిర్లక్ష్యపు సమాధానం చెప్పారు. దీంతో విసిగిపోయిన గ్రామస్తులు అటవీశాఖ అధికారిపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొన్నేళ్లుగా అటవీ అధికారులు కుంటను కాపాడుతుండగా, ఎఫ్ఎస్‌వో అన్వర్ విధులకు వచ్చిన ప్పటి నుంచి కుంట అక్రమణకు గురవుతుందని స్థానికులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, కుంటకు కబ్జాదారుల నుంచి విముక్తి కల్పించి.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. ఈ విషయమై వేములవాడ అటవీశాఖ రేంజ్ అధికారి అలీలొద్దీన్‌ను ఫోన్‌లో వివరణ కోరగా, స్పందించలేదు.

## హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సురేందర్‌రావు

ముస్తాబాద్, డిసెంబర్ 29: హామీల కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భూంపెల్లి సురేందర్‌రావు మండిపడ్డారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. హామీల అమలుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని నిలదీస్తే అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు గాలికి వదిలేసి.. అందినకాడికి దండుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నందుకే కేటీఆర్ అరెస్టులకు తెరలేపారన్నారు. కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే.. ఆ తర్వాత జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు సర్వర్‌పాషా, నర్సింహ్మారెడ్డి, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్, భరత్, శీలం స్వామి, చెవుల మల్లేశం, శ్రీనివాస్, జాంగీర్, అన్వర్, నాయకులు ఉన్నారు.

## ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ ఆత్మహత్య

బాలకృష్ణ (ఫైల్)

గంభీరావుపేట, డిసెంబర్ 29: లింగన్నపేటకు చెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పండరి బాలకృష్ణ(38) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. బాలకృష్ణ సర్దాపూర్‌లోని 17వ పోలీస్ బెటాలియన్‌లో విధులు నిర్వర్తిస్తూ.. సిద్దిపేటలో ఉంటున్నాడు. రెండు రోజుల క్రితం బాలకృష్ణతోపాటు భార్య ఇద్దరు కొడుకులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ప్రసుతం బాలకృష్ణ మినహా వారంతా దవాఖానలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో ఆదివారం బాలకృష్ణ సిద్దిపేటలోని నివాసంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా, బాలకృష్ణ మృతికి గల కారణాలు తెలియరాలేదు.

## విస్తృతంగా డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు

- ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, డిసెంబర్ 29: జిల్లా వ్యాప్తంగా ఈ నెల 31న డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో డీజే బాక్స్‌లు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంతోషాలతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సూచించారు. అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీస్‌శాఖ తరపున భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, ఇల్లు, ప్రైవేట్ ఆస్తులు, విధి దీపాలపై రాళ్లు వేయడం, అద్దాలు పగలగొట్టినా, మహిళలను ఇబ్బందిపెట్టినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వ స్థలాల్లో మద్యం తాగితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.

**31వరకు స్పెషల్ డ్రైవ్**

బోయినపల్లి, డిసెంబర్ 29: నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం నుంచి ఈ నెల 31 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు ఎస్ఐ పృథ్వీధర్‌గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడిపితే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలు జరుపుకోవాలన్నారు.

## అ'పూర్వ' సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

అపూర్వ సమ్మేళనంలో గురువులతో పూర్వ విద్యార్థులు

రుద్రంగి, డిసెంబర్29: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పూర్వ విద్యార్థుల (1984-1985లో ఎస్సెస్సీ బ్యాచ్) సమ్మేళనం ఆదివారం వేములవాడలోని ఆర్ఆర్ కాలనీలో జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. చిన్ననాటి స్నేహితులు చాలారోజుల తర్వాత కలుసుకోవడంతా ఆనందంగా గడిపారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఇక్కడ టీచర్లు మరిపెల్లి అంతయ్య, లింగారెడ్డి, కొత్త విట్టల్, లక్ష్మీనారాయణ, చారి, రఘుకిషోర్, పూర్వ విద్యార్థులు చెలుకల గంగాధర్, పోతు రాజేశం, వెంగళ మల్లేశం, ప్రభాకర్, పద్మ, శోభ, శ్రీనివాస్, రాములు, అలీ, నర్సయ్య, రాములు, రాజు రామ్‌కిషన్ ఉన్నారు.

## గేదె అడ్డురావడంతో..

- బైక్‌పై నుంచిపడిన యువకుడు
- దవాఖానలో చికిత్స పొందుతూ మృతి

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్29: పని నిమిత్తం వేరే గ్రామానికి వెళ్లి బైక్‌పై తిరిగి వస్తుండగా.. ఆకస్మాత్తుగా గేదె అడ్డురావడంతో ఆ యువకుడి అదుపు తప్పి కిందపడ్డాడు. ఈ క్రమంలో దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. గుండారం గ్రామానికి చెందిన భూక్యా నరేశ్ (27) శనివారం రాత్రి తన బైక్‌పై వ్యక్తిగత పని కోసం సిరిసిల్లకు వెళ్లాడు. పని పూర్తి చేసుకుని సిరిసిల్ల నుంచి తిరుగు పయనం అయ్యాడు. వెంకటాపూర్‌లోని ఓమౌజయ కమాన్ వద్ద ఆకస్మాత్తుగా గేదె ఎదురుగా వచ్చి బైక్‌ను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ క్రమంలో సిరిసిల్లలోని ఓ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం సిరిసిల్ల ఏరియా దవాఖానకు తరలించారు.

## అభివృద్ధి పనులకు నిధులు విడుదల

వేములవాడ/వేములవాడ రూరల్/రుద్రంగి, డిసెంబర్ 29: వేములవాడ నియోజకవర్గం పరిధిలో ఉపాధిహామీ పథకం కింద పలు అభివృద్ధి పనుల కోసం రూ.12.47కోట్లు మంజూరైనట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో సీసీ రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. రుద్రంగి మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు రూ.కోటీ 89లక్షలు, నియోజకవర్గానికి రూ.2.8కోట్లు ఈజీఎస్ నిధులు మంజూరు కావడంపై వేములవాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్, రంగు వెంకటేశ్‌గౌడ్, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## సావిత్రి ఎంపికపై హర్షం

ముస్తాబాద్, డిసెంబర్ 29: గూడెం గ్రామానికి చెందిన కుర్ర సావిత్రిని ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ (ఈజీఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకం కావడంపై గ్రామ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆదివారం వారు సావిత్రిని సన్మానించారు. ఇక్కడ సెస్ మాజీ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, గూడెం మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కోల పరశురాములుగౌడ్, బాలయ్య, డాక్టర్ రాజలింగం, రాజనర్సు, తదితరులు ఉన్నారు.

కుర్ర సావిత్రిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## వైద్యుల సలహాలు తప్పనిసరి

- మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి
- గుండె పరీక్షల ఉచిత శిబిరం ప్రారంభం

వేములవాడ, డిసెంబర్ 29: కరోనా వచ్చిపోయిన తర్వాత గుండె పని తీరుపై ఎప్పటికప్పుడు వైద్యుల సలహాలు తప్పనిసరిగా తీసుకోవాలని వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి సూచించారు. మెడికవర్ దవాఖాన ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఎస్ఆర్ఆర్ దవాఖానలో ఉచిత గుండె పరీక్షల శిబిరాన్ని నిర్వహించగా, ఆమె ప్రారంభించి మాట్లాడారు. కరోనా వైరస్ తర్వాత కాలంలో గుండెపోటులు సర్వసాధారణం అయ్యాయన్నారు. ఇలాంటి నేపథ్యంలో తప్పనిసరిగా ప్రతిఒక్కరూ ఆరు నెలలకోసారి గుండెకు సంబంధించిన పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. వైద్యుల సలహాలతో తప్పనిసరిగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ శిబిరంలో దాదాపు 300మందికి పరీక్షలు నిర్వహించామని మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ తెలిపారు. ఇక్కడ ఎస్ఆర్ఆర్ దవాఖాన నిర్వాహకులు శేఖర్, ప్రసాద్, తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ మాధవి

## డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు

వేములవాడ రూరల్, డిసెంబర్ 29: మద్యం తాగి వాహనాలను నడుపవద్దని వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి సూచించారు. ఆదివారం ఫాజుల్‌నగర్ వద్ద వాహనాల తనిఖీతోపాటు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మారుతి మాట్లాడుతూ, మద్యంతాగి వాహనాలను నడుపవద్దన్నారు. వాహనదారులు తప్పనిసరిగా అనుమతి పత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు. అనంతరం డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.

## ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చాలి

సారంగాపూర్, డిసెంబర్ 29: సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బోగ రమేశ్ కోరారు. బీర్‌పూర్‌లోని లక్ష్మీనరసింహ స్వామి జాతర గ్రౌండ్ సమీపంలో టీపీటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 సంవత్సర టేబుల్ క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బోగ రమేశ్ మాట్లాడుతూ, కేజీబీవీల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులతో సర్దుబాటు చేయడాన్ని టీపీటీఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని తెలిపారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలన్నారు.

## మహిళ వేధింపులు తట్టుకోలేక..

- కోనరావుపేట సింగిల్ విండో డైరెక్టర్ ఆత్మహత్య
- సహజీవనం చేసి ఇల్లు కొనివ్వాలని బెదిరింపులు
- మనోవేదన చెంది బలవన్మరణం
- వెంకట్రావుపేట గ్రామంలో విషాదం

పల్లం సత్తయ్య (ఫైల్)

కోనరావుపేట, డిసెంబర్ 29: కొత్త ఇల్లు కొనివ్వాలని ఓ మహిళ వేధింపులను కోనరావుపేట సింగిల్ విండో డైరెక్టర్ తట్టుకోలేక పోయాడు. ఇప్పటికే పెద్ద ఎత్తున వసూలు చేసి, ఇప్పుడు ఇల్లు కొనివ్వాలని బెదిరింపులకు దిగడంతో మనోవేదన చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల ప్రకారం.. కోనరావుపేట మండలం వెంకట్రావుపేటకు చెందిన పల్లం సత్తయ్య(62) కోనరావుపేట సింగిల్ విండో డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఆయనకు వేములవాడలో మరో ఇల్లు ఉన్నది. ఆ ఇంటి పక్కనే అద్దెంట్లో నిజామాబాద్ క్లస్టర్ ఎంఎస్‌సీసీ (మండల సమాఖ్య క్లస్టర్ కోఆర్డినేటర్) గా పనిచేస్తున్న కరీంనగర్‌కు చెందిన ముతా రేణుక ఉంటున్నది. 2017 ఏప్రిల్‌లో ఆమె సత్తయ్యను ఫోన్‌లో పరిచయం చేసుకొన్నది. తనకు పక్కంటి వారితో సమస్య ఉందని, పరిష్కరించాలని ఇంటికి పిలిచి వేధించింది. అప్పటి నుంచి సహజీవనం చేస్తూనే బెదిరింపులకు గురిచేసింది. నిత్యం వేధిస్తూ బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులు, ₹25లక్షలకు పైగా నగదు కాజేసేంది. కొంతకాలం నుంచి కరీంనగర్‌లో తనకు ₹40లక్షలతో కొత్త ఇల్లు కొనివ్వాలని ఒత్తిడి చేసింది. తన సోదరుడు ముతా అశోక్‌కుమార్‌తో కలిసి చంపుతానని బెదిరించింది. ఈ విషయం సత్తయ్య కుటుంబసభ్యులకు తెలియడంతో మూడు నెలలుగా గొడవలు కూడా జరుగుతున్నాయి. అప్పటి నుంచి సత్తయ్య తీవ్ర మనోవేదనకు గురై, ఒంటరిగానే తిరుగుతున్నాడు. ఈ క్రమంలో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఈ నెల17న తన చావుకు రేణుక, అశోక్ కారణమని సూసైడ్ నోట్ రాసుకున్నాడు. శనివారం సాయంత్రం గ్రామ శివారుకు వెళ్లి, పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు ఎల్లారెడ్డిపేటలోని ఓ హాస్పిటల్‌కు తరలించారు. ఆదివారం ఉదయం పరిస్థితి విషమించి మృతి చెందాడని వైద్యులు తెలిపారు. సత్తయ్యకు భార్య మల్లవ్వ, కొడుకు, కూతురు ఉన్నారు. భార్య మల్లవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. విదేశాల్లో ఉన్న కొడుకు, కూతురు రాగానే, సోమవారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. కాగా, సత్తయ్య మృతికి కారణమైన ముతా రేణుకతోపాటు ఆమె సోదరుడు ముతా అశోక్‌కుమార్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి తెలిపారు.

**పలువురి సంతాపం**

సింగిల్‌విండో డైరెక్టర్‌పల్లం సత్తయ్య మృతిపై పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, సీనియర్ నేత ఏనుగు మనోహర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు సంకినేని రామ్మోహన్‌రావు, బండ నర్సయ్య, వైస్ చైర్మన్లు అనుపాటి భూంరెడ్డి, కాశవేని మహేశ్‌యాదవ్, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మంతెన సంతోష్, గోపు పరశురాములు, బీఆర్ఎస్ మండలాధ్యక్షు డు మల్యాల దేవయ్య సంతాపం వ్యక్తం చేశారు.

## మరిన్ని వసతులు కల్పించాలి

సమ్మేళనంలో గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు

వేములవాడటౌన్, డిసెంబర్ 29: వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు చేయూతనివ్వాలని రిటైర్డ్ హిందీ పండిట్ వాసాలమర్రి విఠల్ కోరారు. పట్టణంలోని భీమేశ్వరాలయం వీధిలో గల బాలంబిక సదన్‌లో ఆదివారం పూర్వవిద్యార్థుల (1974లో ఎస్సెస్సీ బ్యాచ్) సమ్మేళనం నిర్వహించగా, ఆయన హాజరై మాట్లాడారు. గత 70సంవత్సరాల నుంచి ఇక్కడి హైస్కూల్ దాదాపు 50గ్రామాలకు చెందిన వేలాది మంది విద్యార్థులకు విద్యా బోధన సౌకర్యం కల్పించిందన్నారు. సమ్మేళనానికి దాదాపు 50మంది హాజరయ్యారు. అప్పటి గురువులైన వాసాలమర్రి విఠల్, రిటైర్డ్ ఎంఈవో దేవేంద్రం, హిందీ పండిట్ కామారపు సాంబశివరావుకు సన్మానించారు. తర్వాత వారు హైస్కూల్ ప్రాంగణంలో ఫొటోలు దిగారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయుల సాంబశివుడు, డాక్టర్ పొలాస రమేశ్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కేశన్నగారి అశోక్, శ్రీమతి పెద్ది శోభ, ధనలక్ష్మి, రాగంపేట సామ్రాజ్యం, వేదాంతం ఉదయశ్రీ, కమలగారి శ్రీనివాస్, బుడెంగారి వెంకటేశ్వరశర్మ, ప్రముఖ చరిత్రకారులు, కవి, రచయిత సంకేపల్లి నాగేంద్రశర్మ, సింగిల్ విండో చైర్మన్ తూమ్ లక్ష్మీకాంతారావు, బుట్ట శంకర్, చింతలపల్లి రాజిరెడ్డి, పౌర సంబంధాల రిటైర్డ్ అధికారి బైరి పూర్ణచందర్, శైలజ, లక్ష్మి, నాంపల్లి సింగిల్ విండో చైర్మన్ బీ సన్మాన్ రెడ్డి, రిటైర్డ్ ఎస్ఐ మాదాసు మల్లేశం, సయ్యద్ సాబీర్, తుమ్మ బాల శౌరిరెడ్డి, ప్రముఖ వర్తకులు తమ్మిశెట్టి అశోక్, పుల్లూరి విశ్వనాథం, ఎల్లాల లక్ష్మారెడ్డి దంపతులు, కౌసల్య, రామతీర్థపు లక్ష్మీరాజం, తదితరులు ఉన్నారు.

కార్యక్రమంలో పాల్గొ